# రేవంత్ రెడ్డి ,కొమ్మూరి చిత్రపటాలకు పాలాభిషేకం

## మండల కేంద్రంలో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం

పాల్గొన్న కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి , జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొని పాలాభిషేకం చేశారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ రైతు రుణమాఫీ చేయలేక పోయిందని, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి రైతుకు రుణ విముక్తి కలిగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఎలక్షన్ లో చెప్పిన విధంగా, 6 గ్యారంటీ పథకాలలో భాగంగా ఐదు పథకాలు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జంగిటి విద్యనాథ్ మాసాపేట రవీందర్ రెడ్డి, ఎండి మసూద్, నల్ల నాగుల వెంకట చారి, మట్టి బాలరాజు, అల్వాల ఎల్లయ్య, దిడిగా రమేష్, ఎద్దు హరీష్, నీల రమేష్, చింతల కర్ణాకర్ ,పర్వతం యాదగిరి, పలు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి, మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సుమారు 100 మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు














